క్లుప్తంగా...

జూపార్కుకు రూ.15 లక్షల విరాళం



బహదూర్‌పురా: నెహ్రూ జూలాజికల్ పార్కును శుక్రవారం నోర్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ బృందం సభ్యులు సందర్శించారు. ఈ బృందం సభ్యులు సీఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా జూపార్కుకు రూ.15 లక్షల విరాళంగా చెక్కును జూపార్కు క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్.హీరేమత్‌కు అందజేశారు. జూపార్కులోని వన్యప్రాణుల ఆరోగ్యం, పరిశుభ్రత, నిర్వహణపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నోర్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ సభ్యులు మోయిట్‌రెస్రీసేస్, సీనియర్ మేనేజర్ కంప్లయన్స్ గోవింద్, మల్లేశ్వరి, అంకిత, రిషిత, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ సునీల్‌దత్

సుల్తాన్‌బజార్: మిలాద్ ఉన్ నబి, గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలని డీసీపీ సునీల్‌దత్ పేర్కొన్నారు. శుక్రవారం కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లోని హోటల్‌లో జరిగిన ఈస్ట్‌జోన్ పోలీసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న గణపతి నవరాత్రులు, మిలాద్ ఉన్ నబి పండగల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్‌స్టేషన్లలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పండుగల్లో సమస్యలు సృష్టిస్తే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీతో పాటు ఈస్ట్‌జోన్ పరిధిలోని ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి



నాంపల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పారామెడికల్, నాల్గవ తరగతి ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ 2020ను అమలు చేయాలని కోరుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కోరారు. శుక్రవారం 33 జిల్లాలకు చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మంత్రి నివాసానికి చేరుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలను నేరుగా ఉద్యోగి అకౌంట్‌లో వేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యను పరిష్కరించాలని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి ఆదేశాలను జారీ చేసినట్లుగా ఔట్ సోర్సింగ్ పారా మెడికల్, నాల్గవ తరగతి ఉద్యోగులు తెలిపారు.

కుస్తీ పోటీల్లో సందీప్‌యాదవ్ సత్తా



అబిడ్స్: బేగంబజార్‌లోని ఓం వ్యాయామశాల లాలు వస్తాద్ మనుమడు పహిల్వాన్ సందీప్ యాదవ్ ధూల్‌పేట్‌లో జరిగిన లాలకేసరి కుస్తీ పోటీల్లో బ్రౌంజ్ మెడల్ సాధించారు. సందీప్ యాదవ్ కొన్ని సంవత్సరాలుగా మహారాష్ట్ర, సోలాపూర్‌లో కుస్తీలలో శిక్షణ పొందుతున్నాడు. లాలకేసరి పోటీల్లో బ్రౌంజ్ మెడల్ సాధించి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా సందీప్ యాదవ్ మాట్లాడుతూ.. నిరంతరం పలు పోటీల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుతానన్నారు. బ్రౌంజ్ మెడల్ సాధించిన సందీప్‌యాదవ్‌ను గోషామహల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బజ్జుగోప్ పహిల్వాన్‌తోపాటు పలువురు పహిల్వాన్‌లు అభినందించారు.

వ్యక్తికి 14 రోజుల జైలు

సంతోష్‌నగర్: తనను తాను చంపుకుంటానని పోలీసులను బెదిరించిన కేసులో ఓ వ్యక్తికి నాంపల్లిలోని 7వ ఏసీఎంఎం కోర్టు శుక్రవారం 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పుసపాటి శివచంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. చాంద్రాయణగుట్ట బండ్లగూడ మహమ్మద్‌నగర్‌కు చెందిన మహ్మద్ పర్వేజ్ (29) పెయింటర్. మహ్మద్ పర్వేజ్ ఈ నెల 7న తనను తాను చంపుకుంటానని పోలీసులను బెదిరించాడు. పోలీసులు పర్వేజ్‌ను అరెస్ట్ చేసి శుక్రవారం నాంపల్లిలోని 7వ ఏసీఎంఎం కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ పర్వేజ్‌కు 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

ఉత్సాహంగా గ్రాండ్ పేరెంట్స్ డే



గోల్కొండ: చిన్నారుల జీవితాలపై వారి గ్రాండ్ పేరెంట్స్ ప్రభావం ఎంతగానో ఉంటుందని రవీంద్రభారతి పాఠశాల మెహదీపట్నం జోన్ డీన్ ప్రియమణి అన్నారు. శుక్రవారం మురాద్‌నగర్ రవీంద్ర భారతీ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆమె మాట్లాడుతూ.. తమ జీవిత అనుభవాలను గ్రాండ్ పేరెంట్స్ తమ చిన్నారులతో పంచుకుంటారని బంగారు భవిష్యత్తు నిర్మాణానికి పిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

టోలిచౌకిలో...

టోలిచౌకి సూర్యనగర్ కాలనీలోని రవీంద్ర భారతీ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు పాఠశాలలకు వచ్చి తమతమ మనుమలు, మనుమరాళ్లను దీవించారు. ప్రధానోపాధ్యాయురాలు శశికళ పిల్లల జీవితంలో గ్రాండ్ పేరెంట్స్ ప్రాధాన్యం గురించి వివరించారు.

సంతోష్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో..

టోలిచౌకిలో..

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల జోనల్ డీన్ జ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు రుబీనా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నానమ్మలు పాల్గొన్నారు. తాత, నానమ్మలు, అమ్మమ్మలు ఎంతో సరదాగా వారి ఆలోచనలు పిల్లలతో పంచుకున్నారు.

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ రవీంద్ర భారతి పాఠశాలలో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. డీన్ ప్రియామనీష్ మాట్లాడుతూ.. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో పాటు కుటుంబ పెద్దల పట్ల విద్యార్థులు గౌరవ మర్యాదులు, వినయ విధేయలతో మసలుకోవాలని సూచించారు. డివిజన్ ఇన్‌చార్జ్ మధు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



మురాద్‌నగర్‌లో ..



విజయనగర్‌కాలనీలో..



సంతోష్‌నగర్‌లో..

కొనసాగుతున్న ఉద్యోగుల వినూత్న నిరసనలు



కోఠి డీఎంహెచ్ఎస్ వద్ద సమ్మె నిర్వహిస్తున్న ఉద్యోగులు

సుల్తాన్‌బజార్: ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ ఉద్యోగులు తొమ్మిది రోజులుగా వినూత్న నిరసనలు చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యోగుల సమ్మె కొనసాగిస్తామని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు భీష్మించుకు కూర్చున్నారు. కోఠి డీఎంహెచ్ఎస్‌లో ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న అకౌంటెన్స్ డీఈఓలు, పీహెచ్ఎమ్స్, కాంటిజెన్స్ వర్కర్స్, సపోర్టింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు. వీరికి మద్దతుగా ఏఐసీయుటీ అధ్యక్షుడు నర్సింహా సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. 110 జీఓలో కలిపి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రహ్మణ్యం, నర్సిములు, ప్రసాద్, వినోద్, భార్గవ్, శ్రవణ్, కపిల్, త్రివేణి, ప్రతిభ, శిరీష, స్వప్న, పద్మ, మంజుల పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన మిత్రకృష్ణ



జియాగూడ: కార్వాన్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ టికెట్ తనకు కేటాయించినందుకు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపినట్లు కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్రకృష్ణ అన్నారు. ఇటీవల కేటీఆర్ విదేశాల్లో ఉండగా శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సచివాలయానికి రావడంతో వెళ్లి కలిశారు. అనంతరం మిత్రకృష్ణ మాట్లాడుతూ.. దళితబంధు, బీసీ బంధు, జియాగూడ డబుల్‌బెడ్‌రూమ్‌ల పంపిణీ విషయమై మంత్రి కేటీఆర్‌కు వివరించారు. మాజీ కార్పొరేటర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం



నిజాం కళాశాల వద్ద ర్యాలీ చేపట్టిన కాంట్రాక్టు అధ్యాపకులు

నాంపల్లి: విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు ఆందోళనబాట పట్టారు. తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పెన్‌డౌన్ చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నిజాం కళాశాల నుంచి గన్‌పార్కుకు ర్యాలీని చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అధ్యాపకులు నిజాం కళాశాల గేటు దాటి బయటకు రాగానే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని కాంట్రాక్టు అధ్యాపకులు ఆరోపించారు. తక్షణమే సీఎం కేసీఆర్ స్పందించి న్యాయం చేయకపోతే 11వ తేదీ నుంచి ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

అభినందనలు



చార్మినార్: హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అధికారికంగా నియమితులైన మంతేని రాజేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది వినోద్ కుమార్ దేశ్‌పాండే, న్యాయవాదులు మహ్మద్ నసీరుద్దీన్ షకీల్, మహ్మద్ తౌఫిక్ తదితరులు ఉన్నారు.

యువతరానికి సాహిత్యంపై మక్కువ కల్పించాలి



సుష్మకు పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ఏనుగు నర్సింహారెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: నేటి యువతరానికి సాహిత్యంపై మక్కువ కల్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో కుసుమ ధర్మన్న కళాపీఠం ఆధ్వర్యంలో యువ సాహితీవేత్త సుష్మకు కుసుమ ధర్మన్న యువ సాహిత్య ప్రతిభ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంపూర్ణ అక్షరాస్యత అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం కవి సమ్మేళనంలో కవులు అక్షర్యాస్యతపై తమ గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత వడ్డేపల్లికృష్ణ, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, నవభారత్ నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఎస్.రవికుమార్, హాస్యబ్రహ్మ శంకర నారాయణ, కుసుమ ధర్మన్న కళాపీటం చైర్మన్ రాధాకుసుమ, ప్రధాన కార్యదర్శి బడేసాబ్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ బీజేపీ టికెటుకు మోహన్‌రెడ్డి దరఖాస్తు



టికెటు కోసం దరఖాస్తు చేసుకుంటున్న మోహన్‌రెడ్డి

గోల్కొండ: జూబ్లీహిల్స్ నుంచి బీజేపీ టికెటు కోసం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొంది మోహన్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం షేక్‌పేట్ నుంచి భారీ సంఖ్యతో నాయకులు, కార్యకర్తలతో ఆయన పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. తాను రాజకీయాల్లో ప్రవేశించినప్పటి నుంచి బీజేపీలోనే పని చేస్తున్నానన్నారు. డివిజన్‌లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల ప్రజలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని పార్టీ అధిష్టానం తనకు టికెటు ఇస్తే గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు తగదు

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో లతామా ఫౌండేషన్ చైర్మన్, విరించి ఆస్పత్రి చైర్ పర్సన్ డాక్టర్ మాధవీలత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. తరతరాలుగా వస్తున్న సనాతన ధర్మాన్ని విమర్శించడం సరైంది కాదన్నారు. ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. బజరంగ్ దళ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఠాకూర్ యమన్ సింగ్, వీహెచ్‌పీ నాయకులు శ్రద్ధానంద్, అనిల్ బజాజ్, కాట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ మాధవీలత తదితరులు

కార్వాన్ బీజేపీ టికెట్ కేటాయించండి



బీజేపీ నేతలతో అమర్‌సింగ్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గం నుంచి తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి అమర్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన గుడిమల్కాపూర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైయ్యారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ అన్ని విభాగాలను బలోపేతం చేశానన్నారు. పేద బడుగు వర్గాలతో పాటు బీసీలు, దళితులకు సైతం అండగా ఉండి వారిని బీజేపీ ఓటు బ్యాంకుగా రూపొందించానని ఆయన అన్నారు. యువకుల్లో పోరాట పటిమను పెంచడంతో పాటు పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలు, ధర్నాలలో పాల్గొనేలా చేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి నాంపల్లిలోని బీజేపీ కార్యాలయానికి తరలివెళ్లి పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీ నాయకులు యోగ్‌రాజ్‌సింగ్, సునీల్‌యాదవ్ తదితరులున్నారు.

మహిళా బిల్లు పోరులో మేము సైతం



సుల్తాన్‌బజార్: దేశంలో మహిళా బిల్లుపై కేంద్రంతో పోరాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు మమతా సంతోష్‌గుప్తా శుక్రవారం కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో మహిళాబిల్లు ఎంతో ప్రాధాన్యమైనదని, మహిళా బిల్లు వల్ల మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత పెరుగుతుందని మమతా సంతోష్‌గుప్తాలు అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



మంత్రి తలసానితో నందకిశోర్ వ్యాస్

అబిడ్స్: బీఆర్ఎస్ హయాంలోనే గోషామహల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ మంత్రిని తలసానిని కలిసి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలు ఉన్నా అన్ని శాఖల అధికారులు వెంటనే పరిష్కరిస్తారన్నారు. నందకిశోర్ మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలో మంత్రి తలసాని సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ హయాంలోనే అన్ని పండగలకు ఆదరణ



నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఆవుల కృష్ణారావు, ఆవుల అరుణ

అబిడ్స్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే అన్ని పండగలకు ఆదరణ లభించిందని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పండగలను స్వయంగా చేపడుతూ.. ప్రతి వర్గం ప్రజలకు అండగా నిలిచిందన్నారు. మంగళ్‌హాట్ పూసల బస్తీలో వాస్తు శిల్పి, ఆర్కిటెక్ ఇంజినీర్ ఆవుల కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ఆవుల అరుణల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పూసల బస్తీలో 71 ఏళ్లుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా అర్ధరాత్రి వేళ శ్రీకృష్ణ డోలారోహణం, భజనభక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

భారీ మెజార్టీతో బీజేపీని గెలిపిస్తాం

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెటు కోసం సీనియర్ బీజేపీ నాయకుడు గుడబోయిన శివరత్నం శుక్రవారం దరఖాస్తు చేస్తుకున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా బీజేపీలో క్రీయాశీలంగా పని చేస్తున్న తనకు కార్వాన్‌లోని అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. తనకు టికెటు కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. గోవర్ధన్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, నిరంజన్ బాబు, శ్యామ్‌సుందర్ తదితరులున్నారు.



దరఖాస్తు చేసుకుంటున్న బీజేపీ నాయకుడు శివరత్నం

బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ఓడిస్తాం



దరఖాస్తు అందజేస్తున్న గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షుడు వనమాల గోపాల్

అబిడ్స్: గోషామహల్ నియోజకవర్గం బీజేపీ టికెట్ కోసం సీనియర్ బీజేపీ నాయకుడు, గోల్కొండ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు వనమాల గోపాల్ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం అబిడ్స్ కట్టెల మండిలోని బీజేపీ కార్యాలయంలో ఆయన దరఖాస్తు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. తనకు 30 ఏళ్లుగా బీజేపీలో ఒక క్రమశిక్షణ కార్యకర్తగా పని చేస్తున్నానన్నారు. తనకు టికెట్ ఇస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



సుదర్శన స్వామికి నియామకపత్రాన్ని అందజేస్తున్న శ్రీధర్

గన్‌ఫౌండ్రీ: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ గో సేవా విభాగం జాతీయ అధ్యక్షుడు కేవీఎస్.శర్మ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం గన్‌ఫౌండ్రీలోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గోసేవా విభాగం కార్యనిర్వహక అధ్యక్షుడిగా ఆధ్యాత్మికవేత్త సుదర్శన్‌స్వామిని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ..త్వరలో తెలంగాణ రాష్ట్రమంతా పర్యటించి రాబోయే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌గాంధీ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయలక్ష్మి, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి అరుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా'

గౌలిపురా: యాకుత్‌పురా నుంచి తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ నాయకుడు జమాల్‌పూర్ అశోక్ దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. 28 ఏళ్లుగా పార్టీలో పని చేస్తూ బూత్‌స్థాయి నుంచి నగర పార్టీ స్థాయిలో పని చేసిన అనుభవం ఉందని.. జిల్లా స్థాయిలో పని చేయడం కూడా జరిగిందన్నారు. అదే విధంగా యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ బీజేపీ భాగ్యనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేశ్‌యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ..1990లో పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.



దరఖాస్తు చేసుకుంటున్న జమాల్‌పూర్ అశోక్

రాజేందర్ రెడ్డికి సన్మానం



రాజేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు

యాకుత్‌పురా: హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన తెలంగాణ న్యాయవాదుల జేఏసీ చైర్మన్ రాజేందర్‌రెడ్డిని సిటీ సివిల్ కోర్టు న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. న్యాయవాదుల జేఏసీ కో కన్వీనర్‌లు ఎ.మాణిక్ ప్రభు గౌడ్, ఎం.ఎస్.తిరుమల్ రావు, న్యాయవాదులు శ్రీహరి, వినోద్‌కుమార్, సూర్య వంశీ గౌడ్, రణదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

యాకుత్‌పురా నుంచి టికెట్ కేటాయించండి

యాకుత్‌పురా: ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్ శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధిష్టానానికి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొన్నేళ్లుగా పార్టీలో అనేక పదవులు నిర్వహిస్తూ సేవలందిస్తున్నారు. 2002లో సుల్తాన్ షాహి కార్పొరేటర్‌గా గెలుపొంది ప్రజాప్రతినిధిగా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలందించాని ఆయన తెలిపారు.



దరఖాస్తు అందజేస్తున్న సురేందర్

బయోడేటా అందజేత



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బయోడేటాను అందజేసిన శివకుమార్‌యాదవ్

జియాగూడ: కార్వాన్ అసెంబ్లీ టికెట్‌ను తనకే కేటాయించాలని గోల్కొండ జిల్లా బీజేపీ డైయిరీ సెల్ కన్వీనర్ శివకుమార్‌యాదవ్ కోరారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తన బయోడేటాను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..20 ఏళ్ల నుంచి పార్టీకి పనిచేస్తూ ప్రజా సమస్యలపై పరిష్కారం, పార్టీ అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు. లక్ష్మీనారాయణ, వెంకటేష్‌యాదవ్, జగదీష్‌యాదవ్, రాజ్‌పోల్, సంతోష్ రేపాక పాల్గొన్నారు.